# Matrusri Engineering College

(Approved by AICTE, Affiliated to Osmania University)
# 16-1-486, Saidabad, Hyderabad-500059. Ph: 040-24072764

email: hodcse@matrusri.edu.in Website: www.matrusri.edu.in

The MVSR MUN in association with Matrusri Engineering College was organized at Green Park Hotel, Begumpet for 3 days from 21/2/2020 to 23/2/2020. The event was inaugurated by the chief guest Sri Rajiv Trivedi, IPS, DG Prisons and Correctional Services, Telangana. Dr. K. P. Srinivasa Rao, Chairman, Matrusri Education Society, Dr. D. Hanumantha Rao, Principal, Matrusri Engineering College, Dr. G. Kanaka Durga, Principal, MVSR Engineering College, and Prof. S. G. S. Murthy, Vice Principal, MVSR Engineering College and Convener MVSR MUN delivered their valuable speeches about the essence of knowledge about the world wide technological and environmental changes. About 125 participants from various colleges in the country attended the MUN and made the event a huge success.










MATRUSRI EDUCATIONAL SOCIETY


MATRUSRI EDUCATIONAL SOCIETY



# Matrusri Engineering College

(Approved by AICTE, Affiliated to Osmania University)
# 16-1-486, Saidabad, Hyderabad-500059. Ph: 040-24072764

email: hodcse@matrusri.edu.in    Website: www.matrusri.edu.in


శనివారం 22 ఫిబ్రవరి 2020



సదస్సులో పాల్గొన్న రాజీవ్ త్రివేది, ఎంవీఎస్ఆర్, కళాశాల ప్రతినిధులు

## అంతర్జాతీయ పరిణామాలపై అవగాహన ఉండాలి

### రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది

**అమీర్‌పేట, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ పరిణామాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది సూచించారు. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని ఓ హోటల్‌లో ఎంవీఎస్ఆర్-ఎంయూఎస్ 2020 సదస్సును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.జి.ఎస్.మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐరోపా ఖండంలోనే అత్యంత బలమైన యుగస్లోవియా దేశం ఎలా విచ్ఛిన్నమైందో తెలుసుకోవాలన్నారు. జీడీపీలో భారత్ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ దేశాల సరసన 5వ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగాల కోసం యువత ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఐక్యరాజ్య సమితి నమూనా సదస్సును నిర్వహించారు. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డా॥ కె.పి.శ్రీనివాసరావు, మాటూరి వెంకట సుబ్బారావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి.కనకదుర్గ, మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ హనుమంతరావు ప్రసంగించారు.

## ప్రపంచస్థాయి పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి

- విద్యార్థులు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి
- 'మాతృశ్రీ' సదస్సులో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది



సదస్సులో మాట్లాడుతున్న రాజీవ్ త్రివేది

**అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ :** అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది అన్నారు. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అమీర్‌పేట్‌లోని హోటల్ గ్రీన్‌పార్క్‌లో 'ఎంవీఎస్ఆర్ ఎంయూఎస్ 2020' పేరుతో మూడు రోజులపాటు జరిగే సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది ముఖ్యఅతిథిగా విచ్చేసి మాతృశ్రీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కేపీ శ్రీనివాస్, విద్యాసంస్థలకు చెందిన డాక్టర్ హనుమంతరావు, ఎస్‌జీఎస్ మూర్తి, సరిత కృష్ణ, జి.కనకదుర్గలతో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ త్రివేది మాట్లాడుతూ యూరప్‌లో అత్యంత బలోపేతమైన యుగోస్లోవియా వంటి దేశం ఎలా విచ్ఛిన్నమైందనే అంశంపై ప్రతి ఒక్కరూ దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తుండాలన్నారు. భవిష్యత్‌లో భారత్ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. జీడీపీలో భారత్ ప్రపంచ దేశాలకు ధీటుగా ఎదుగుతూ 5వ స్థానంలో నిలిచిందన్నారు. యువకులు ఉద్యోగాలపై వెంపర్లాడరాదని, స్వయంగా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలన్నారు.